ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని, పౌర విమానయాన సేవల భద్రతకు పలు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు తెలిపారు.
2. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి, సామాన్యులపై దాని ప్రభావం పడకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.
3. అమెరికా ఇజ్రాయిల్- ఇరాన్ మధ్య యుద్ధం విస్తరిస్తున్న నేపథ్యంలో ముడిచమురు బ్యారెల్ ధర 100 అమెరికన్ డాలర్లు దాటడంతో చమురు ధరల విషయంపై చర్చించేందుకు జి7 దేశాలు అత్యవసరంగా సమావేశం కానున్నాయి.
4. ఇరాన్ లో ఉన్న భారత జాతీయులు తమతో సంప్రదించకుండా ఆ దేశ సరిహద్దులు దాటే ప్రయత్నం చేయరాదని టెహ్రాన్ లోని భారత దౌత్య కార్యాలయం కోరింది.

------------------------

**RS-DISCUSSION ENVIRONMENT**

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు శాఖ పని తీరుపై రాజ్యసభ చర్చ చేపట్టింది. బిజెపి సభ్యుడు ఘనశ్యాం తివారి చర్చను ప్రారంభిస్తూ ప్రాచీన కాలం నుంచి మన దేశ సంస్కృతి ప్రకృతి, పర్యావరణం పై ముడిపడి ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ముఖ్యంగా అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. వైసిపి సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి భద్రత కు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రపంచ జనాభాలో 18 శాతం గా ఉన్న మనకు నాలుగు శాతమే వినియోగించదగిన

తాజా నీరు అందుబాటులో ఉందని, దేశంలో 60 కోట్ల మంది ప్రజలకు నీటి సమస్య ఉన్నదని నీతి ఆయోగ్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

**NSD**

------------------------

**NAIDU-AIRLINES WEST ASIA**

ప్రభుత్వం పశ్చిమాసియా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నదని, పౌర విమానయాన సేవల భద్రతకు చర్యలు తీసుకున్నదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈరోజు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ డీజీసీఏ విమాన యాన సంస్థలతో తక్షణ చర్చలు జరుపుతున్నదని, 100% భద్రత ఉన్నప్పుడే విమానాలు నడపాలని సర్క్యులర్లు పంపుతున్నదని తెలిపారు. పశ్చిమాసియాలోని విమానాశ్రయాలకు విమానాలు నడపవలసి వస్తే భద్రతా చర్యలను సమీక్షించేందుకు నియంత్రణ సంస్థ పలు సమావేశాలు నిర్వహించిందని తెలిపారు .విమాన యాన సంస్థలు కూడా ప్రయాణికులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక సూచనలు పంపుతున్నాయని, ప్రయాణికులు కూడా విమానాల రాకపోకలకు సంబంధించి నిర్దిష్టమైన సమాచారం తెలుసుకుంటూ ఉండాలని, విమాన ప్రయాణాల రద్దు లేదా మార్పుల గురించి అయోమయానికి గురికా వద్దని సూచిస్తున్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత వారంలో పశ్చిమాసియాలోని పలు గమ్యస్థానాలకు మన దేశం నుంచి 90000 మంది ప్రయాణించారని, తగిన జాగ్రత్తలతో విమాన సర్వీసులు సాగుతున్నాయనడానికి ఇది నిదర్శనమని అన్నారు.

**NSD**

------------------------

**RS-PETROLEUM**

భౌగోళిక పరిస్థితుల్లో ఇంధన సరఫరాకు ఆటంకాలను అధిగమిస్తూ సరఫరా సాఫీగా జరిగే విధంగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు పెట్రోలియం సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి తెలిపారు. ప్రస్తుతం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రాంతాల నుంచి

చమురు ఎగుమతులకు అవాంతరాలు ఎదురవుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ దేశాలనుంచి దిగుమతులు వేసుకుంటున్నట్టు ఆయన రాజ్యసభకిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ప్రధాన చమురు ఉత్పత్తి చేస్తున్న దేశాలతో, అంతర్జాతీయ సంస్థలతో దౌత్య సంబంధాలను ప్రతిష్ట పరుచుకుంటున్నట్టు సురేష్ గోపి వివరించారు.

**NSD**

-----------------------

**CRUDE OIL**

అంతర్జాతీయ స్థాయిలో ముడి చమురు బ్యారెల్ 120 డాలర్లకు చేరుకుంది. 2022 తర్వాత ఇంత ఎక్కువ ధర పలకడం ఇదే మొదటిసారి. కొన్ని ప్రదాన సంస్థల నుంచి సరఫరా తగ్గడం వల్లే ముడి చమురు ధర పెరగడానికి కారణమని భావిస్తున్నారు. నౌకల ద్వారా చమురు రవాణాకు అంతరాయాలు కూడా విపణిలో ధర భారీగా పెరగడానికి కారణమైంది.

**NSD**

-----------------------

**LS - LPG CONNECTION**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ప్రభుత్వం ఇప్పటివరకు పేద మహిళలకు 10 కోట్ల యాభై ఒక లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు అందజేసింది. వంటగ్యాస్ కనెక్షన్లు ఇచ్చే ఈ కార్యక్రమాన్ని 2016 మే లో ప్రారంభించింది. సంప్రదాయ పద్ధతిలో వంట గదిలో కట్టెలతో, పుల్లలతో మహిళలు ఇబ్బందులు పడుతూ పొగ వల్ల శ్వాస సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటూ ఉండేవారని, ఈ సమస్య నుంచి దూరం చేయడానికి వంటగ్యాస్ కనెక్షన్లు అందించినట్టు మంత్రి సురేష్ గోపి ఈరోజు రాజ్యసభ ప్రశ్నో త్యరాల సమయంలో తెలిపారు.

**NSD**

-----------------------

**LS-NIRMALA INFLATION**

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి సామాన్యులపై దాని ప్రభావం పడకుండా చేయడానికి ద్రవ్య, వాణిజ్య విధానాలతో సహా పలు పరిపాలనా పరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ద్రవ్యోల్బణంపై భౌగోళిక ముడిచమురు ధరల పెరుగుదల ప్రభావానికి పలు కారణాలు ఉంటాయని, విదేశీ మారక ద్రవ్య సరళి, అంతర్జాతీయంగా డిమాండ్,సప్లై పరిస్థితి, ద్రవ్య విధాన మార్పులు వంటి కారణాలు ప్రభావం చూపుతాయని నిర్మలా సీతారామన్ ఈరోజు లోక్సభ ప్రశ్నోత్తర సమయంలో తెలిపారు.

**NSD**

-----------------------

**EVE LS - ADJOURN**

పశ్చిమాసియా పరిస్థితిపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో లోక్సభ ఈరోజు వాయిదా పడింది మధ్యాహ్నం 3 గంటలకు సభ రెండవసారి సమావేశమైనప్పుడు లోక్సభ స్పీకర్ ఓమ్ బిర్లా ను తొలగించడానికి సంబంధించి సభా వ్యవహారాల్లో ఈరోజు చేపట్టవలసిన అంశంపై తీర్మానం ప్రవేశపెట్టవలసిందని అధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబిక పాల్ కాంగ్రెస్ సభ్యుడు మహమ్మద్ జావేద్ ను కోరారు. అయితే కాంగ్రెస్, టీఎంసీ, డిఎంకే, సమాజ్వాది పార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులు వెల్లోకి దూసుకు వెళ్లి పశ్చిమాసియా పరిస్థితిపై చర్చకు డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ఇప్పటికే పశ్చిమాసియా పరిస్థితిపై ఒక ప్రకటన చేశారని, దీనిపై ఇక చర్చకు అవకాశం లేదని ప్రకటించారు. తమ తమ స్థానాలకు వెళ్లాలని, సభ కార్యకలాపాలను సాగనివ్వాలని సభ్యులను పదేపదే కోరారు. సభ్యుల ప్రవర్తన పై అధ్యక్షులు ఆందోళన వ్యక్తం చేస్తూ సభకు అంతరాయాలు కల్పిస్తూ ప్రజాధనం వృధా చేస్తున్నారని అన్నారు. అదేమీ లెక్కచేయకుండా సభ్యులు తమ ఆందోళన కొనసాగిస్తుండడంతో లోక్ సభను రేపు ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

-----------------------

**GOYAL CONGRESS**

లోక్ సభలో నిర్ణీత చర్చను దాటవేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ విమర్శించారు. స్పీకర్ పైన అవిశ్వాస తీర్మానం ముసాయిదాలో తప్పులున్న నోటీసును కాంగ్రెస్ అభ్యర్థన పైనే స్వీకరించడం జరిగిందని తెలిపారు. చర్చ అనంతరమే తీర్మానంపై చర్చ జరిపే తేదీ నిర్ణయిస్తారని, అయితే తీర్మానం స్వీకరించి ఈ రోజు చర్చ జరపాలని కాంగ్రెస్ మరో తీర్మానం తీసుకొచ్చిందని అన్నారు.

**NSD**

-----------------------

**G7- EMERGENCY MEET**

అమెరికా ఇజ్రాయిల్- ఇరాన్ మధ్య యుద్ధం విస్తరిస్తున్న నేపథ్యంలో ముడిచమురు బ్యారెల్ ధర 100 అమెరికన్ డాలర్లు దాటడం తో చమురు ధరల విషయంపై చర్చించేందుకు జి7 దేశాలు అత్యవసరంగా సమావేశం కానున్నాయి. యూకే ఛాన్సలర్ రేచల్ రీవెర్స్ తో సహా పారిశ్రామిక దేశాల ఆర్థిక మంత్రులు సమావేశమై యుద్ధం వల్ల కలిగే ఆర్థిక ప్రభావం గురించి చర్చించనున్నారు. హోర్ముజ్ నౌకారవాణా మార్గం కీలకంగా మారడం, రవాణా ప్రతిష్టంభన భయాల నేపథ్యంలో ఈరోజు బ్యారెల్ ధర 120 డాలర్లను తాకింది. g7 దేశాలైన కెనడా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా, ఐరోపా సమాజం ఈ సమావేశంలో పాల్గొననున్నాయి.

**NSD**

-----------------------

**RUSSIA- IRAN'S NEW LEADER**

ఇరాన్ కొత్త నాయకునిగా ఎన్నికైన మొజ్తాబా ఖమేనీ ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈరోజు అభినందించారు.  అమెరికా - ఇజ్రాయెల్, ఇరాన్ ల మధ్య సాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇరాన్ కు తమ తిరుగులేని మద్దతు కొనసాగుతుందని పుతిన్ హామీ ఇచ్చారు. మరోవైపు మొజ్తాబా ఖమేనీ నియామకంపై అమెరికా వెంటనే ఎటువంటి స్పందనా వ్యక్తం చేయలేదు. కాగా ఇరాన్ తదుపరి అధినేతను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. 56 ఏళ్ల మొజ్తాబా ఖమేనీ దివంగత అత్యున్నత నాయకుడైన అయతుల్లా

అలీ ఖమేనీ కుమారుడు. నిన్న తండ్రి అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన 9 రోజుల తర్వాత నిన్న ఆయనను వారసునిగా ప్రకటించారు.

**NSD**

-----------------------

**SANJIO :: LAXMI EPP 09.03.2026**

**RS-PETROLEUM**

The government has said that the country’s proved Estimated Ultimate Recovery is over one thousand 900 Million Metric Tonnes (MMT) for crude oil and more than one thousand 800 Billion Cubic Meter (BCM) for natural gas. In a written Reply in the Rajya Sabha today, Minister of State for Petroleum and Natural Gas Suresh Gopi said that the proven reserves are 423.1 MMT for crude oil and 595.4 BCM for natural gas. He said the Government has taken multiple steps to mitigate risk of supply disruption and to maintain uninterrupted energy supply chains during geopolitical uncertainties. This includes diversifying crude oil import sources, bypassing conflict zones and strengthening diplomatic engagements with major oil-producing countries and international organisations like the International Energy Agency (IEA), the Organisation of the Petroleum Exporting Countries (OPEC) and the International Energy Forum (IEF).

**<><>AKSHIT/1608 HRS.**

**SANJIO EP II 09.03.26**

**G7- EMERGENCY MEET**

The Group of Seven (G7) nations will hold an emergency meeting today to discuss surging oil prices as crude jumped above 100 US Dollar a barrel amid escalating US-Israeli war with Iran. Finance ministers from leading industrialised countries, including UK Chancellor Rachel Reeves, will gather to discuss the economic impact of the conflict. Global oil prices today hit nearly 120 US Dollar per barrel in intra-day today over fears of a

prolonged disruption to energy supplies through the key Strait of Hormuz shipping route.

G7 is a group of leading industrialized countries including Canada, France, Germany, Italy, Japan, the United Kingdom, and the United States - plus the European Union.

**<><><>** **VIKAS/NET/1604**

**GAURAV : PAWAN** **DP-I**
**09.03.2026**

**NAIDU-AIRLINES WEST ASIA**

Union Civil Aviation Minister K. Rammohan Naidu said that the government is closely monitoring the evolving situation in West Asia and has taken steps to ensure the safety of civil aviation operations. Replying during the question hour in Rajya Sabha, the Minister said the DGCA has immediately engaged with airlines operating in the region and issued necessary circulars to ensure that flights operate only when 100 percent safety can be guaranteed.

The Minister informed that the aviation regulator has held multiple meetings with airlines to review safety measures for flights operating to airports in West Asia. He informed that the airlines have also issued special travel advisories to passengers, asking them to verify the status of their flights and connections to avoid confusion in case of cancellations or changes. He informed the House that the Ministry of Civil Aviation is working closely with airlines to facilitate safe travel for passengers between West Asia and India.

The minister also noted that around 90,000 passengers have travelled between India and West Asian destinations in the past week alone, indicating that operations are continuing with necessary precautions. Replying to the question over the Air India plane crash in Ahmedabad, the Minister said the investigation is progressing at a good pace and expressed confidence that the final report on the crash will be released after the complication of investigation.

<><><>

**SANJEEV/1334 HRS**

**SANJIO : PAWAN EPP 09.03.2026**

**RS-DISCUSSION ENVIRONMENT**

The Rajya Sabha has taken up a discussion on the working of the Ministry of Environment, Forest and Climate Change. Initiating the discussion Ghanshyam Tiwari of BJP said, since ancient times India's culture has been attached with the nature and environment. He lauded the efforts of the Government taken to protect the environment including increasing the forest cover.

Stressing that Government must focus on water security, Ayodhya Rami Reddy Alla of YSRCP said, with 18 per cent of world population and only four per cent of usable fresh water, NITI Aayog has projected a water crisis affecting 60 crore people in the country. He said, water security is inseparable from environmental governance.

**ANUPAM/ANAND/1509 HRS**

**SANJIO :: SUSHMAA EPP 09.03.26**

**LS - LPG CONNECTION**

Government has provided ten crore 51 lakh LPG connections to women from poor households so far under Pradhan Mantri Ujjwala Yojana. The scheme was launched in May, 2016 with an objective to provide deposit free LPG connection to women across the country. Minister of State for Petroleum and Natural Gas Suresh Gopi said this in a written reply to a question in the Rajya Sabha today. He said, the scheme had resulted in a shift from traditional cooking methods that involve burning solid fuels like wood, dung and crop residues. Mr Gopi said, the use of cleaner fuel lowers indoor air pollution, leading to improved respiratory health, particularly among women and children who are traditionally more exposed to household smoke. The Minister said, the government is providing a targeted subsidy of three hundred rupees per cylinder for upto nine refills of 14.2 Kg cylinders per annum for 2025-26.

**<><> DIPENDRA/1529**

**SANJIO :: SUSHMAA EPP**

**09.03.26**

**LS-NIRMALA INFLATION**

The Government has undertaken a series of administrative measures, including fiscal and trade policy, to control inflation and mitigate its impact on the common citizens. In a written reply in Lok Sabha today, Finance Minister Nirmala Sitharaman said that the medium-term impact of the global crude oil price rise on inflation depends on several factors, including exchange rate movements, global demand and supply situation, monetary policy transmission and the extent of the indirect pass-through. She said that the price of both global crude oil and the Indian basket has been on a declining trajectory for the past one year, till the geopolitical clashes commenced in West Asia on the 28th of last month. Mentioning the Monetary Policy Report of the Reserve Bank of India (RBI), she said the report estimated that if crude oil prices are higher by 10 per cent than the baseline assumptions, and assuming full pass-through to domestic price, inflation could turn out to be higher by 30 basis points.

**<><>AKSHIT/1545**

**SANJIO :: LAXMI EPP 09.03.2026**

**EVE LS - ADJOURN**

The Lok Sabha has been adjourned for the day following opposition parties' uproar over the demand for discussion on the West Asia situation. When the House assembled after the second adjournment at 3 PM, the Presiding officer Jagdambika Pal asked the Congress member Mohammad Jawed to move the resolution regarding the removal of Lok Sabha Speaker Om Birla as listed in today's business. But the opposition members from Congress, TMC, DMK, Samajwadi Party and others trooped into the well demanding discussion on the West Asia situation. Mr. Pal said, External Affairs Minister Dr S Jaishankar has already made a statement regarding the West Asia situation during the Zero Hour and the discussion on this subject could not be allowed. The chair repeatedly urged the protesting members to go back to their seats and allow the House to function. He also expressed concern over the behaviour of protesting members saying that public exchequer is being wasted due to disruption. Despite his repeated appeal, the opposition members continued with their protest forcing the

chair to adjourn the House till 11 AM tomorrow.

Earlier, when the House assembled at 12 noon after the first adjournment, the House congratulated the Indian cricket team for winning the ICC Men's T20 World Cup by defeating New Zealand. Afterwards, External Affairs Minister Dr S Jaishankar made a statement on the situation in West Asia. The Minister emphasized that the dialogue and diplomacy should be pursued to de-escalate the tensions in the region. When the Minister was making a statement in the House, the opposition members came into the well displaying placards. They were demanding discussion over the West Asia conflict. The Presiding Officer asked the protesting members not to display placards in the House as it was against the rules.

Earlier, when the Lok Sabha met at 11 AM for the day, the House paid tributes to the sitting MP from Shillong and leader of Voice of the People Party Dr Ricky Andrew J Syngkon who passed away recently. The House also paid tributes to the four former members including Kumari Sushila Tririya, Devi Bux Singh, Purnmasi Ram and KP Unnikrishnan. The members of the House observed silence in the memory of departed soul. After paying tributes the House was adjourned till 12 noon.

**<><><>BHUPENDRA/DIPENDRA/ANAND/1550 HRS.**

**SANJIO :: SUSHMAA EPP 09.03.2026**

**GOYAL CONGRESS**

Union Minister Piyush Goyal today criticised the Congress party, alleging that it attempted to avoid a scheduled debate in the Lok Sabha. Talking to reporters at Parliament premises, Mr. Goyal said that a notice for a no-confidence motion against the Speaker had been admitted at the request of the Congress, though the draft initially required corrections before being accepted. He added that the date for discussion on the motion had been decided after due deliberation. He said, when the motion had already been admitted and a debate scheduled for today, but the Congress brought another motion at the same time. He alleged that the party neither understood parliamentary procedures nor respected constitutional processes.

**BYTE- PIYUSH GOYAL**

**<><> AKSHIT/1659**

**SANJIO EP II 09.03.26**

**RUSSIA- IRAN'S NEW LEADER**

Russian President Vladimir Putin today congratulated Mojtaba Khamenei on his appointment as Iran's new leader. He also pledged Russia's unwavering support for Iran amid the ongoing conflict involving the US-Israeli with Iran.

On the other hand, the White House did not immediately respond to requests for comment on Mojtaba Khamenei's appointment, while Israel warned that it would target Iran's next supreme leader.

Iran's clerical body announced that Mojtaba Khamenei, 56, the son of the late Supreme Leader Ayatollah Ali Khamenei, was named his successor yesterday. The announcement comes nine days after the US-Israeli strikes killed Ayatollah Ali Khamenei. **<><><>**

**VIKAS/NET/1701**

**SANJIO** **EP-II** **09.03.2026**

**CRUDE OIL**

Global crude oil prices surged to nearly 120 US Dollars per barrel mark in early trade today, hitting levels not seen since 2022. The jump in prices was largely due to supply cuts by some major producers. Fears of prolonged shipping disruptions also weighed heavily on the market sentiment. Brent Crude was trading 10.5 per cent higher at 102 US dollars and 45 cents per barrel and WTI Crude was trading nearly 11 per cent up at 100 US dollars and 77 cents per barrel, when reports last came in.

**<><>**

**AYUSHI/MM/1831**